# దోమ సంగీతం

## 1

రోనాల్డ్ రాస్ అనే డాక్టరు దోమ సంగీతం వినలేక పరిశోధన మొదలెట్టాడు. జీవితమేమీ పూలబాటగాదని తెలిసినా రెసెర్చ్ చేస్తూనేవెళ్లాడు. ఓడలో డాక్టరుగానూ, యితర చిన్న చిన్న జాబ్స్ చేస్తునే వున్నాడు. మలేరియా అంటే చలిజ్వరం. అది విజృంభిస్తు దారుణంగా తయారైంది. మనిషిని పనికిరాకుండా చేస్తుంది. లేదా చంపేస్తుంది. సెరిబ్రల్ మలేరియావస్తే ఆశ వదిలేయాలి, ఇంకో నష్టం గూడా కలిగిస్తున్నది. పనివారికి మలేరియా వస్తే పనిలోకిరారు. పన్లు ఆగిపోతాయి. పనిమొదలెట్టిన కంట్రాక్టరుకి నష్టం వ్యాపారనష్టం.

రాస్‌కి దోమ సంగీతం బాధకుతోడు, రిసెర్చికి శలవు కావాలంటే శాంక్షన్ కాదు. తీరా మొదలెడితే కావాల్సిన పరికరాలందవు. అన్నీ అమరితే జాబ్ వుండదు. అయినా నిరాశపడక, ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్, ధృత్యున్నతోత్సాహులై ప్రారబ్ధార్థములుజ్జగింపరుసుమీ ప్రజ్ఞానిధుల్ గావుతన్. అన్నాడు భర్తృహరి, అలాగా రాస్ కష్టపడి మలేరియాకి కారణం దోమకాటు అని కాని బెట్టాడు, చాలారకాల దోమలున్నాయి. యేదోమవల్ల మలేరియా పట్టుకుంటున్నదీ చూపాలి. దాన్ని చూపాడురాస్. యెలా వ్యాపిస్తున్నదీ? మలేరియా అంటూ వ్యాధా? అదిగూడా చెప్పగలిగాడు. మొదట ఒకనికి జ్వరం వస్తుంది. మనిషి నుండి మనిషికిరాదు. ఆజ్వరపీడితుని దోమ కుడుతుంది, రక్తపీల్చి పొట్టనింపుకుని యింటికెళ్తుంది. ఆదోమ పెళ్లాం ఆడదోమ, మగదోమను చంపి దానిరక్తమంతా పీల్చేస్తుంది. కడుపుతో వుంటుంది. అసంఖ్యాకంగా గుడ్లుపెడుతుంది.

గుడ్లు దోమలై వ్యాధి యివ్వగలిగె శక్తితో పెద్దవౌతాయి. ఆహారం కోసం మనుషుల్ని కుడుతాయి. వారికి మలేరియా వస్తుంది. పడకవేస్తాడు.

రక్తబీజుడనే ఒక రాక్షసుడుండేవాడుట, వాడు దోమ లాగే ప్రజలను పీడించేవాడుట. వాడిరక్తం ఒకబొట్టుకిందబడితే రక్తబీజులు పుడతారు వారురాక్షసులు ఇలాగే సంఖ్యాబలం పెరిగేది. శివుడురక్తబీజునితో యుద్ధానికి దిగాడు. శివునిభార్య కాళిక తనభర్తను ఓడిపోతున్నట్టు నటిస్తూ వెనక్కురమ్మన్నది. తన నాలుక జాపింది శివుడు ఓడిపోల్నాడని తలచి రక్తబీజు డాయన్ని తరుముతూ కాళికనాలుక మీదకి నడిచాడు. కాళిక వాని రక్తపానం చేసింది. రక్తపుబొట్టు నేలమీదపడలేదు. సాయం లేక రక్తబీపుడు శివునిచేత చంపబడ్డాడు.

రాస్‌మహాశయుడు మలేరియాకు మందుకని బెట్టటమేకాక దోమలను నాశనం చేయుటం, మళ్లావ్యాపించకుండా చేయుటం కనిబెట్టాడు. నిలవనీరు లేకుండా చేయాలిచెత్తా చెదారం తొలగించాలి, తేమప్రదేశాలమీద బాగా కీటకనాశని భస్మంచల్లించాడు. దాంతో మలేరియా సన్నగిల్లి ఆగిపోయింది,

పనమా కెనాల్, వ్యాపారం సులభం కాటంకోసం తవ్వుతుండగా, పనివారికి మలేరియా తాకి రాలేకపోయారు. పని ఆగిపోయింది. రాస్ డాక్టర్‌పేరు అప్పుడే వ్యాప్తిలో వున్నది ఆయన్ని ఆకాలువ త్రవ్వకం చోటికి పిలిపించారు. ఆయన కూలీలకు మలేరియా తాకకుండా చూస్తూ, మలేరియా నివారణ చర్యలు జరిపించాడు. మందులు సమృద్ధిగా తెప్పించి అందు బాటులోవుంచాడు. మంచిబలవర్ధక ఆహారం యిప్పించాడు.

కాలువ[్రతవకం వని చకచకా సాగింది. కూలీలు ఆరోగ్యంగా వుండి వనిచేశారు, [ప్రభుత్వం మెచ్చి, రాస్‌కి ఆల్[ఫెడ్‌నోబెల్ బహుమానం రాస్ డాక్టరు కిప్పించారు.

## 2

సరిగ్గా చదువుకోటం మొదలు పెట్టగానే వస్తాడు. గుఃయ్ గుఁయ్‌మని రొద. దోమసంగీతం మొదలు

నాకెవరూ అందలేదనుకున్నావా? నిన్ను సపోర్ట్ చేస్తా వంటున్నాగదా. నాకోసం యెంత మందితపిస్తున్నారు. మిడ్ వైఫ్ వచ్చి, బాబూ? రాత్రికి రానా? అంటే కిట్టి పంపేశాను. మావాళ్లువస్తే తన్నితగలేస్తాను చదువుపూర్తి చేసుకుని బొచ్చె లతో సంపాయించు కుందువుగానీ. అన్ని అగచాట్లేమిటి? అంత చాకిరీ యేమిటి. నీకున్న తెలివితేటలకి పెద్ద చదువే చదవచ్చు నీకెంత లోకువైనాను. నేను యెక్కడ కలుసుకోమంటే అక్కడి కొచ్చి కలుసుకునే వాళ్ళున్నారు. నాకు మంచి సంబంధాలే వస్తున్నాయి. తోసి రాజన్నాను ససేమిరా అన్నాను.

పాడు సంగీతం అనివిసుక్కుని, మొహాన నవ్వు పులుము కుని నేర్పుగా దోమనుతోలేశా కుట్టకముందే, హైస్కూల్లో నా టీచర్సొనన్నిలాగే వుచ్చేశారు. బ్రైట్‌స్టూడెంట్, యూనివర్సిటీ ఫస్ట్ వస్తుంది హార్డ్‌వర్కింగ్ గళ్ బ్యూటిఫుల్ హాండ్‌రైటింగ్,

యేదో జరిగితే విద్యానాశనంట అలైన్ గుర్తులేదు. తరు వాతలైన్ సర్వం నాశాయ శోభవం. అని గుర్తువార్డులో అడ్మిట్ కావాల్సి వచ్చింది.

ఈదోమమా. దీని సంగీతాన్ని యెలా అరికట్టాలో తెలియ లేదు. తనలావు వైరిబలమున్ చింతించి, దీని గెల్వ సరిపోల రాదంచు గజరాజంతటి వాడు పాహి పాహి అనెను. అలాగా దైవాన్ని తలచుకోసాగాను. ముందు దైవం మలేరియా వంపాడు, రోజు విడిచి రోజు వస్తుంది. నూటమూడు డిగ్రీ దాటుతుంది. మళ్లా నార్మల్‌కి మెల్లిగా దిగుతుంది. కీళ్లలో నెప్పులు, జుట్టు వూడిపోవటం, క్వినిన్ వాడితే నోరంతా చేదు. మలేరియా మకొశ్చార్ యింకా చేదు విషం. అలా సీజన్ సీజన్‌కి వంపాడు దైవం. అయిదేళ్లు, చివరిసారి మలేరియా తాకి నూటమూడు మీద నిలబడిపోయింది ఉష్ణం. ఫామిలీడాక్టర్‌కి దిక్కుతోచలేదు తెల్లాదదేమోనని భయం కలిగింది, సెరిబ్రల్ మలేరియాలోకి మారుతుందేమోనని క్వినిన్‌హెలీడోస్ వాడాడు. రెండు గ్రెయిన్స్ వాడాలి. పన్నెండు గ్రెయిన్స్‌వాడాడు గభీమని ఉష్ణం వార్మల్‌కి దిగింది. డాక్టరు నిట్టూర్చి వెళ్లిపోయాడు,

కాని దేవుడు వరమిచ్చినట్టు చెవులకి సంబంధించిన నరాలకి పక్షవాత మొచ్చింది. చెముడు వచ్చింది. క్రిమంగా యెక్కువైంది. వరసైన వాళ్ళంతా నవ్వటం హాస్యాలాడటం, గేలిచేయటం, ఆటలు పట్టించటం, అభినయించటం సాగించారు. చెవిటిపెద్దమ్మా అని పిలిస్తే వినబడదు. చెవులోనోరించి రహస్యం చెప్పేవారు, వారి వినోదం నాకు బాధ కలిగించక వినోదమిచ్చింది.

ఇంకయిప్పుడు దోమసంగీతం వినబడదు. దేముడు వరమిచ్చాడు. విన్నవారునవ్వేవారు.

దోమకు తన సంగీతం నాచెవులో దూరటం లేదని తెలిసి, తాటికాయలంత అక్షరాలురాసి చూపించటం అలవాటు చేసుకున్నది.

మలేరియా మళ్లాతలెత్తి వ్యాపించకుండా తీసుకోవాల్సిన భద్రతలు, ఆరోగ్యశాఖవారు నిర్లక్ష్యం చేస్తే, మళ్ళా అక్కడా అక్కడా దోమలు వృద్ధిజెంది అటాక్ చేస్తుంటే మలేరియా వ్యాపిస్తున్నాట్టు దిన పత్రికలో చదివాను.

వయస్సు మళ్ళసాగింది.చత్వారం యేర్పడి మసకలు కళ్లదురద, కళ్లు అదరటం జరిగింది.

నేత్రవైద్య నిపుణునికి చూపితే, ట్రీట్మెంటు తీసుకోవాలి. కళ్లద్దాలు ధరించాలి. అన్నాడు. దోమకు దయబుట్టి కళ్లద్దాలతో బాటు, వినికిడి యంత్రం గూడా కొనిచ్చినవ్వింది.

ఇదిబావున్నది అని సంతోషిస్తుంటే మళ్లా మొదలు గుంయ్ గుంయ్ మని దోమ సంగీతం.

మాఅమ్మతాను పెట్టిన కోడంట్రికానికి పశ్చాత్తాపం కలిగింది. లక్షణమైన కోడల్ని, అలివిగాని పనిచేయించి తప్పుపట్టి తరిమేశాను, యెంతతప్పుచేశాను. దాన్ని మళ్లా నాచేతికింద అసిస్టెంటుగా పెట్టుకోటానికేంచేయాలి: లేవలేకపోతున్నాను, కాళ్లుపడిపోతున్నాయి. జవసత్వాలుడిగాయి, మనసులోని దుఃఖం చెపఒకుంటే వినేవారు లేరు. చాద స్తందామాట్లాడితే భరించేవారు. లేరు కోడలు శాంతంగా కూచుని, నాసోదీ నాడబ్బా వినేది. ఇపుడింట్లో అంతా కసిరేవాళ్లె రామకృష్ణా అను అంటారు. యెంత సేపు అనుకోను. అనియేడుస్తున్నది. నువెళ్లి

నాల్గునెలలుండి రా మా అమ్మ కోలుకుంటుంది. రక్తలేమి వచ్చింంచి బాధపడుతున్నాది. లేవలేదు ఓదార్చి మందిప్పించిరా. అని సంగీతం వినిపించాడు

బోనీ వినికిడియంత్రం కొనిబెట్టాడుగదా అని సంతోషిస్తుంటే, వ్యాపిస్తున్న మలేరియాలాగా యెటాక్ చేస్తున్నాడే అనుకున్నా! ఉష్ణానికి తట్టు కోలేక సంధిలో కెళ్లినట్టు అరుస్తూ, స్వార్థపూరితమైన సంగీతం బాగాలేదని చెప్పసాగాను దాంతో వాళ్లమ్మ దుశ్చర్యలన్నీ నూడికోసం సోదికిపోతే, పాతరంకులనీ బైటబడినట్టు, బైటపడినాయి నానగలు తాకట్టు పెట్టించి విడిపించలేదు గేలిచేయుటం దెప్పటం, పిల్లల్ని యెదురుతిరిగేట్టు చేయటం అరిచేప్పటికి, ఉష్ణం దిగిపోయినట్టు, కొన్నాళ్లు దోమ సంగీతం తోకముడిచింది!

అమ్మయ్య! మలేరియా వదిలింది దోమసంగీతం అపగలిగానని భ్రమకలిగింది పిల్లలంతా చదువులు పూర్తిచేసి జాబ్స్‌లోకి పరుగెత్తి విదేశం గూడా వెళ్లారు.

## 3

అసురసంధ్యవేళ దోమలు వరండాలో ముసురుతూ యెగురుతూ గుంయ్‌మని సంగీతం అలాపిస్తున్నాయి. దీపం వేసి దణ్ణంపెట్టాను అసలు దోమ నాచుట్టూ తిరుగుతూ సంగీతం వినిపించసాగింది,

నాదాయాది తమ్ముడి కొడుక్కి వయస్సు మళ్లుతున్నది. యెక్కడా పిల్లకుదరలేదు. వాడు అఫీసువనీ వంటవనీ యింటి

వనీ అన్నీ చూసుకోలేక సతమత మౌతున్నాడు మీజ్ఞాతి అక్క మనుమరాలు బి.కాం పాసై కెనరాబాంకులోక్లర్క్ గా చేరింది. మీవాళ్ళకు ఆడపిల్లకు పెళ్లిచేసేయాలనే ఆలోచనేరాదు. ఆపిల్లకు కావాల్సినంత స్వేచ్ఛయిచ్చారు. యెవడన్నా మోసగించక ముందు, పెళ్లి చేసేయాలి, పిల్లయెరుపు వంట వచ్చా చలాకీ నాకు చాలా యిష్టయన్నన్నది. నాతమ్ముడితో చెపుతాను. ఒప్పిస్తాను. కట్నం కానుకలు, నగలు, చీరలు, లాంఛనాలూ విందులూ వినోదాలూ, పిల్లపేర ఫిక్సెడ్‌డిపాజిట్ గూడా అక్కర్లేదు. గుళ్లో పెళ్లిలాటి చేసి పంపేయమని చెప్పా. మీది సాంప్రదాయం గల ఫామిలీ. నువ్వు ఉత్తరం పడేసి, వత్తిడి తెచ్చి పెళ్లిచేసి వంపమనాలి అని దోమసంగీతం వినబడింది.

మీరూ మీవాళ్లూ, నాపిల్లకోసం యీలా తాపత్రయ పడలేదే, నాకు నాపిల్లలమీదే వుంటుంది. మీజ్ఞాతుల మీదా నాజ్ఞాతుల మీదా యెందుకుంటుంది? ఇదే సంగీతం. ఇది విని పించటానికా వినికిడి యంత్రం కొనిచ్చారు. రాసి చూపించే వారుగా ఓపిగసన్నగిల్లిందా యేం. అంటూ దోమల్ని తోలుతూ రెండు చేతులతో చప్పట్లులాగాకొడుతు చంపుతున్నా.

ఆలావనలాగా ముక్తాయింపు లాగా సంగీతం విని పిస్తూనే వున్నాడు నిలబడి.

నీవుల్లలు పెద్దచదువులు చదివీ, పెద్దవుద్యోగాల్లోకివెళ్లారు. వాటిని చూసి సంబంధాలు అవేవస్తాయి. ఒకరువెతకాలా? మీ వాళ్లంటావేమిటీ, నువ్వు మాసమష్టి కుటుంబంలో మనిషివే. ఇంటికోడలివి. గుఁయ్ గుఁయ్‌మనే దోమ సంగీతంలాగే విని పిస్తున్నాడు.

యేదీ మీరు పెళ్ళ్ళ పేరయ్యగా మారకముందిలాటి సంగీతం వినిపించలేదే. అయినింటి బిడ్డను కాదని, మర్యాదలూ వేడుకలూ ఆచారాలు యేమీ లేవని దెప్పుతుంటే. అవన్నీ సంగీతం నేర్చినట్టునే పాడివినిపించా. అవన్నీ పట్టించుకోకండా తలవంచి నడ్డివంచి పని చేసుకుపోవాఁటిరే.

అయినా సరేదోమ, సంగీతం ఆపలేదు.

ఈవినికిడియంత్రం పాతదై పాడైనట్టున్నది రిపేరుకివ్వాలేమో, చౌకబారు మెటల్‌తో చేశారేమో లేదావాడుకుని సెకెండ్ హాండ్‌ది అమ్మాడేమో బాటరీలా లేవు. ఈతాడూ మాసింది, రిసీవరు తుప్పుపట్టింది. అని చెపుతూ యెదురుగా బల్లమీదుంచా

దాన్ని చెన్నై, హియరింగ్ సెంటరుకి, తన స్నేహితుడి ద్వారా పంపారు.

శ్రద్ధతీసుకుంటే మలేరియాను అరికట్టినట్టు దోమ సంగీతం వినేబాధ తగ్గింది. జీతాలు పెరిగి వంటపనీ యింటిపనీ చేసుకోవాల్సివచ్చింది, వాటిలో మునిగి పొద్దు పుచ్చుతున్నా. వినికిడియంత్రం తిరిగిరానే లేదు. విదేశీయంత్రాలు చాలా ఖరీదు. భోగవస్తువుల జాబితాలో వున్నాదిట బాగాసుంకం వేస్తారుట. పోస్టుద్వారాగానీ, బాంక్ ద్వారాగాని తెప్పించుకోవాలిట

దైవానికిదండం పెట్టి దీపం వెలిగించి, పూదోత్తులు వెలిగించి, స్టాండులోగుచ్చాను.

దేవా: బాధిర్యమూ, కంటి జబ్బూ యిచ్చి నన్ను రక్షించావు. దోమసంగీతం యింక వినబడదు. మలేరియా వ్యాపించకుండా భద్రతలు తీసుకుంటున్నట్టు, మానవుల బాధలు నీవే విరగడ చేయాలి. చేయగలవాడవు. దోమ తొమ్మిదోపడిలో నడుస్తున్నది. నేను యెనిమిదో పడిలో అడుగిడాను, ఇదంతానీదయ. చివరికి కోరేది,

అనాయాసేన మరణం, వినాదైన్యేన జీవనం.

దేహాంతే తనసాయుజ్యం. అని చెంపలేసూకుని తల వంచి నమస్కార చేశాను.

—•—